
వీవీ ప్యాట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్


విధులకు బయలుదేరిన పోలింగ్ స్టాఫ్



ఎన్నికల అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్



# పోలింగ్‌కు సిద్ధంగా..

- సామగ్రి పంపిణీ కేంద్రాల నుంచి పోలింగ్ సెంటర్లకు చేరుకున్న సిబ్బంది
- పటిష్ట బందోబస్తు మధ్య వాహనాల్లో ఈవీఎంలు, వీవీ ప్యాట్ల తరలింపు
- ఆకట్టుకునే అలంకారాల్లో ఆదర్శ, దివ్యాంగుల ఆదర్శ పోలింగ్ కేంద్రాలు


సిబ్బందికి సూచనలిస్తున్న ఖమ్మం రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి

ఖమ్మం, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఖమ్మం జిల్లాలో గురువారం చేపట్టే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉంది. బుధవారం సాయంత్రానికి సదరు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. అంతకుముందే నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్నికల విధుల సిబ్బందికి రిటర్నింగ్ అధికారులు పోలింగ్ సామగ్రిని పంపిణీ చేశారు. అక్కడి నుంచి ఆ సామగ్రి సహా ఈవీఎంలు, వీవీ ప్యాట్లను పటిష్ట బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. అలాగే, పోలింగ్ శాతాన్ని మరింతగా పెంచేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. గతంలో నమోదైన ఓటింగ్ శాతాన్ని బట్టి ఆయా పోలింగ్ కేంద్రాలను ఆదర్శ, యువ ఆదర్శ, దివ్యాంగుల ఆదర్శ పోలింగ్ కేంద్రాలుగా అలంకరించారు. పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియను కలెక్టర్ వీపీ గౌతమ్ పర్యవేక్షించారు. పోలీసులు నిర్వహించాల్సిన విధుల గురించి సీపీ విష్ణు ఎస్ వారియర్ ఆ శాఖ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.


సామగ్రిని సరిచూసుకుంటున్న పోలింగ్ సిబ్బంది


ఆదర్శ పోలింగ్ కేంద్రంలో ఆకట్టుకునే అలంకరణ




విధులకు బయలుదేరుతున్న మహిళా సిబ్బంది


బస్సుల్లో వెళ్తున్న ఎన్నికల సిబ్బంది


మోడల్ పోలింగ్ సెంటర్‌లో బెలూన్లు



ఆదర్శ పోలింగ్ కేంద్రాల తోరణాలు


మధిరలో పోలింగ్ సామగ్రిని తీసుకుంటున్న సిబ్బంది

